విలాసాగర్ చెక్ డ్యాంను పరిశీలించిన కౌశిక్ రెడ్డి



2 లో


# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

బుధవారం | 2 | ఆగస్టు | 2023 | పేజీలు : 7


# మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలి

### స్వచ్ఛ సర్వేక్షన్ పై ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 1, (మనం న్యూస్)విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, అవగాహన పెంపొందించేందుకే కంప్యూటర్ చాంప్స్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టడం జరిగిందని, విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.మంగళవారం ఆయన చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో పర్యటించి, హరితహారం ప్లాంటేషన్, మన ఊరు-మన బడి కార్యక్రమంలో చేపడుతున్న పనుల పురోగతి, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ షెడ్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మొదటగా మల్యాల గ్రామ శివారులో రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎన్ని మొక్కలు నాటారో, మొక్కల సంరక్షణ ఎలా చేపడుతున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఎక్కడైనా మొక్కలు చనిపోయి ఉంటే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 20 లక్షల రూపాయలతో విద్యుత్ సరఫరా, డ్రింకింగ్ వాటర్, మేజర్, మైనర్ రిపేర్ పనులు, డైనింగ్ హాల్ పనులు చేపడుతున్నట్లు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈజీఎస్ లో భాగంగా 3 లక్షల రూపాయలతో చేపట్టిన టాయిలెట్లు నిర్మాణం చివరి దశలో ఉందని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా పనులన్నీ పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల తీరును కలెక్టర్ పరిశీలించారు. కంప్యూటర్ చాంప్స్ కార్యక్రమంలో భాగంగా కంప్యూటర్ తరగతులు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అనే వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, అవగాహన పెంపొందించేందుకే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ అన్నారు. క్రమం తప్పకుండా కంప్యూటర్ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయుడిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 60 పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమ అమలు తీరును జిల్లా విద్యాధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా కేంద్ర బృందం పర్యటనకు సర్వసన్నద్ధంగా ఉండాలని అన్నారు. గ్రామంలోని ప్రజలందరికీ తడి, పొడి చెత్త నిర్వహణ, స్వచ్ఛ సర్వేక్షన్ కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించాలని సర్పంచ్ ను, గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అలాగే పీఎంఎఫ్ఎంఈ పథకంలో భాగంగా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ గురించి అవగాహన కల్పించి జీవనోపాధి అందించే యూనిట్లను ఏర్పాటు చేసుకునేలా చూడాలని సూచించారు. దీనిపై ఐకెపి సీసీ లతో సమావేశం నిర్వహించాలని ఎంపీడీఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్, పంచాయితీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, అడిషనల్ డీఆర్డీఓ మదన్ మోహన్, ఎంపీడీఓ రవీందర్, తహశీల్దార్ మజీద్, ఏపీడీ నర్సింహులు, ఎంపీఓ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# లాభదాయక ఆయిల్ పామ్ సాగు దిశగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ఆయిల్‌పామ్ సాగుతో ప్రతి ఎకరానికి 4200 ప్రోత్సాహకం**

**- అంతర్ పంటల సాగుతో మొదటి మూడు సంవత్సరాలు రైతుకు ఆదాయం**



పెద్దపల్లి, ఆగస్టు 01 మనం న్యూస్ : లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గుర్రాల రాజయ్యకు చెందిన ఆయిల్ పామ్ తోటలో పర్యటించి,ఆయిల్ పామ్ తోట సాగు చేస్తున్న మిగతా రైతులు గరిగంటి రాజేశం,నిమ్మతి శ్రీను,గుర్రాల లక్ష్మయ్య రైతులతో ఆయిల్ పామ్ తోటతో కలుగు లాభాలు,వారి పెంపకం పై రైతులను క్షేత్రస్థాయిలో వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వ్యవసాయ,ఉద్యాన వన శాఖ అధికారులు నిర్వహిస్తున్న సదస్సులు సత్ఫలితాలనిస్తున్నాయని,జిల్లాలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్త ృత పరిచే దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి 3 సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొందవచ్చని,నాల్గవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగులో మొక్కలు నాటేందుకు,డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిడి అందిస్తుందని,వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి అందించే 4 వేల 200 రూపాయల ప్రోత్సాహకం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్క ఒక్కసారి నాటితే 30 ఏళ్లు వరకు రాబడి ఉంటుందని, ఎకరం వరికి వినియోగించే నీరు నాలుగు ఎకరాలు ఆయిల్

# వినోద్‌కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే రమేష్

### వర్ధనస్థానికి నిధులు మంజూరు చేయాలని వినతి

### ఎమ్మెల్యే రమేష్ బాబు

2 లో



ఉల్లంపల్లిని కరీంనగర్ జిల్లాలోని కొనసాగించాలని

# నల్ల బ్యాడ్జీలతో నిరసన

### అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



చిగురుమామిడి, ఆగస్టు 1 (మనం న్యూస్): మండలంలోని ఉల్లంపల్లి గ్రామాన్ని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో చేయకుండా కరీంనగర్ జిల్లాలోనే కొనసాగించాలని కోరుతూ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ప్రజలు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం గ్రామంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ పోలోజు వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తుల ప్రమేయం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా, కనీసం పాలకవర్గ సభ్యులకు కూడా తెలుపకుండా సర్పంచ్ చెప్యాల మమత ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామ సర్పంచ్ ఏకపక్షంగా ఇచ్చిన తీర్మానాన్ని వెనక్కి తీసుకొని అనేక సంవత్సరాలుగా చిగురుమామిడి మండలంలో ఉన్న తమ గ్రామాన్ని విడదీయవద్దని డిమాండ్ చేశారు. గ్రామస్తుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని యధావిధిగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామాన్ని కొనసాగించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు.

# లాభదాయక ఆయిల్ పామ్ సాగు దిశగా చర్యలు



మొదటి పేజీ తరువాయి..

పామ్‌తో తోటకు సరిపెట్టవచ్చని,ఎకరాకు ఏటా లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటినప్పటి నుంచి మూడేళ్ల వరకు మొక్కజొన్న,మిర్చి,కూరగాయలు,వేరుశనగ అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చని,వరి,పత్తి వంటి పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుతో చేకూరు ప్రయోజనాలు రైతులకు పెద్ద సంఖ్యలో ఉన్నాయని,రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు పెద్దపల్లి ముండలం రాఘవపూర్ ,పాలకుర్తి మండలం కన్నాల గ్రామ పరిధిలోని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించిన భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భూమిలో స్థలం కోర్టుకు కేటాయించినట్లు బోర్డు ఏర్పాటు చేయాలని, భూమి అన్యాక్రాంతం కాకుండా అధికారులు అప్రమత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి.ఆదిరెడ్డి,గుండారం గ్రామసర్పంచ్ ఆకుల ఓదెలు,పెద్దపల్లి తహసీల్దార్ వెంకటలక్ష్మి,సర్వే ల్యాండ్ రికార్డ్సు ఏడి శ్రీనివాస్,పాలకుర్తి తహసీల్దార్ ఉమా శంకర్,ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కమాన్‌పూర్ ఆఫీసర్ అనిల్,వ్యవసాయ అధికారి బండి ప్రమోద్‌కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారులు అజ్మార సురేష్,యాదగిరి శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.



# ఆన్ లైన్ మట్కా గేమ్ నిర్వాహకుని అరెస్టు

### నగదు, సెల్ ఫోన్ లు స్వాధీనం

గోదావరిఖని, జులై 31 (మనం న్యూస్): గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్ లైన్ మట్కా గేమ్ నిర్వహిస్తోన్న యువకున్ని రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. స్థానిక చంద్రశేఖర్ నగర్ లోని ఒక ఇంటి నుండి నాగ అక్షయ్ అనే యువకుడు ఆన్ లైన్ మట్కా గేమ్ నడిపిస్తున్నాడన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్ సిబ్బందితో వెళ్లి ఇంటిని తనిఖీ చేశారు.ఈ సందర్భగా 4వేల640 రూపాయల నగదు, ఫోన్ పే అమౌంట్ 11వేల431 రూపాయలు, 2 బుక్స్, 2 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితున్ని విచారించగా గత సంవత్సరం నుండి అమాయక వ్యక్తులకు మాయ మాటలు చెప్పి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మోసం చేస్తూ, ఆన్ లైన్‌లో మట్కా గేమ్ నడిపిస్తున్నట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితునితో పాటు స్వాధీనం చేసుకున్న నగదు, సెల్ ఫోన్‌లను స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.

## జూలై నెలలో ఆర్జీ-3 ఉత్పత్తి 103 శాతం




రామగిరి,ఆగస్టు 01 మనం న్యూస్ : రామగుండం-3 ఏరియా జూలై నెలలో 3.7 లక్షల టన్నులకు గాను 3.82 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 103 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించింది. ఓసి-1 నుండి 113 శాతం,ఓసి-2 నుండి 90 శాతం బొగ్గు ఉత్పత్తి జరిగింది. ఏప్రిల్ నుండి జూలై వరకు ఆర్జీ-3 ఏరియా 101 శాతం ఉత్పత్తి సాధించింది. మట్టి తొలగింపు జూలై నెలలో 51 శాతం,నాలుగు నెలలలో 64 శాతం ఆర్జీ-3 సాధించింది. ఓసి-1 సిహెచ్‌పి నుండి జూలైలో 5.13 లక్షల టన్నుల బొగ్గు రవాణ జరిగింది. ఉత్పాదకత ఓసి-1-6.46,ఓసి-27.92 సాధించగా ఏరియా మొత్తం మీద 6.95 ఓయమ్మెస్ సాధించింది. అధిక వర్షాలు ఉన్నప్పటికి ఉత్పత్తి సాధనకు కృషి చేసిన కార్మికులకు కార్మిక నాయకులకు అధికారులకు సూపర్వైజర్లకు ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకరరావు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం జీఎం కార్యాలయం జరిగిన విలేకరుల సమావేశంలో ఏపీఏ జీ ఎం కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల వాంగ్ వాలఖ్ ప్రాజెక్టు గనిలో జూలై నెలలో షాంకేతిక అవాంతరాల వలన 29 శాతం మాత్రమే బొగ్గు ఉత్పత్తి జరిగిందని,రాబోయే రోజులలో అండర్ గ్రౌండ్‌కు సంబంధించిన అన్ని టెక్నాలజీలు ఏఎల్పిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణ,కే రాజేందర్ ,ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు,ఐఈ డీ డిజిఎం కే.చంద్రశేఖర్,సివిల్ డీ జిఎం పద్మరాజు,ఇంచార్జి ఏరియా ఆర్.శ్రీనివాస్,డివైపి ఎం ఎం.రవీందర్‌రెడ్డి,డివైపి ఎంలు కే.మారుతి,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# వినోద్‌కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే రమేష్

### వర్షనష్టానికి నిధులు మంజూరు చేయాలని వినతి

ఎమ్మెల్యే రమేష్ బాబు



వేములవాడ, ఆగస్ట్ 1 (మనం న్యూస్): రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌ను వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జీలు, దెబ్బతిన్న పంటలకు అధిక మొత్తంలో నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వినోద్ కుమార్ వెంటనే, రోడ్లు, పంచాయితీ రాజ్ శాఖా ఇంజనీర్ ఇన్ చీఫ్ లతో మాట్లాడి నిధుల మంజూరు కొరకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అలాగే త్వరలో నూతన బ్రిడ్జిల నిర్మాణాల కొరకు, రోడ్ల పునరుద్దరణ కొరకు నిధులు మంజూరీ కానున్నాయని తెలిపారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి, బిసి బంధు, గృహలక్ష్మి, దళిత బంధు మొదలగు సంక్షేమ పథకాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో టీటీడీ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



కాల్వశ్రీరాంపూర్,ఆగస్టు 01 మనం న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానములు హింధూ ధర్మ ప్రచార పరిషత్ పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషనపల్లెలో అధిక శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతాలు టీటీడీ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మాచార్యులు సరెడ్ల సదయ్య,సర్పంచ్ కొనకటి మల్లారెడ్డి,ఆలయ చైర్మన్ బూడిద రామన్న,ఆలయ పూజారి అంబరీశర్మ,ఎంపీటీసీ కదురు మానస సతీష్, అనుముల అనంతరెడ్డి,ముసుకు బూడిది రామన్న,మంద తిరుపతి,అనుముల రాజిరెడ్డి,ట్రాక్టర్ రాజిరెడ్డి, దండ రామన్న,మేడిద శ్రీనివాస్, రాజిరెడ్డి,నరసయ్య,సంపత్,శ్రీనివాస్‌రెడ్డి,సుధారాణి ,విజయ, కవిత, సరోజన,సునీత, వనజ, పద్మ,పూలమ్మ, రమ,వనమ్మ,శ్రీవారి సేవకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో పాలుపంచుకున్నారు.

# విలాసాగర్ చెక్ డ్యాంను పరిశీలించిన కౌషిక్ రెడ్డి

జమ్మికుంట, ఆగస్టు 1 (మనం న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలోని చెక్ డ్యామ్‌ను ప్రభుత్వ విప్ , ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ డ్యామ్ పరిసరాలను పరిశీలించిన ఆయన నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ తక్షణమే చెక్ డ్యామ్ పునర్నిర్మానం చేపట్టాలని సూచించారు. చెక్ డ్యామ్‌కు మరమ్మత్తులు చేపట్టే విషయాన్ని తక్షణమే పరిశీలించి దానికి అయ్యే వ్యయ నివేదికను ప్రభుత్వానికి సమర్పిం చాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన చెక్ డ్యామ్ పరమతులు చేపట్టి ఈ ప్రాంత రైతులకు తగు న్యాయం జరిగే విధంగా అధికారులు ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రైతులకు ఎమ్మెల్సీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, ఎంపిటిసి సభ్యులు తోట లక్ష్మణ్, విలాసాగర్ గ్రామ సర్పంచ్ పింగిలి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

కోరుట్ల, ఆగస్టు 1 (మనం న్యూస్ ): ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చిందని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుం ట్ల విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కల్లూరు రోడ్డులోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం నూతనంగా ముద్రించిన నోట్ బుక్స్ ను, యూనిఫామ్ లను ప్రధానోపాధ్యాయులు భూపతి తో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తుందని అందులో భాగంగా పేద విద్యార్థులు పుస్తకాలు కొనలేని వారికోసం నోట్ బుక్స్ కూడా అందజేస్తుందని, విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు గడేల భూపతి మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఏడు వందల మందికి పైచిలుకు విద్యార్థులు చదువుకుంటున్నారని పీ ఎం 3 కింద ఈ పాఠశాల ఎంపిక అయిందని, పాఠశాలకు పలు రకాల నిధులు కేటాయించి, సోలార్ యంత్రాన్ని సమకూర్చినందుకు ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాలకు ముందువైపు ఉన్న గేటు నూతన గదుల నిర్మాణం ద్వారా వాడకంలో లేదని తద్వారా విద్యార్థులు రావడానికి ప్రధాన ద్వారం లేకుండా పోయిందని పాఠశాల వెనుక భాగంలో నుండి ఒక గేటు సమకూర్చుకోవడానికి సహకరించాలని కోరారు. పాఠశాలకు నూతనంగా మన ఊరు మన బడి కింద నూతన తరగతి గదులు, డిజిటల్ బోర్డులు, కేంద్ర ప్రభుత్వ నిధులు తో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధుల ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకునేందుకు



ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్పర్సన్ అన్నం లావణ్య అనిల్ ల సలహాలు సూచనలు మేరకు నిర్మాణాలు చేపడుతామని ప్రధానోపాధ్యాయులు భూపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు కృష్ణమోహన్, లక్ష్మీనారాయణ, శివప్రసాద్, మోహన్, ప్రసాద్, నాగరాజు, జావిద్, శశిధర్, అరుణ, నీలిమ, వనిత, యశోద, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన జమ్మికుంట గురుకుల విద్యార్థులు



జమ్మికుంట, ఆగష్టు 1(మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలోమంగళవారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గెలుపొంది ,రాష్ట్ర స్థాయి పోటీలకు జమ్మికుంట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ,కళాశాలల విద్యార్థులు ఎంపికయ్యారు .గురుకుల పాఠశాల ,కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న ఎస్ వంశీ 100 మీటర్ల పరుగు పందెంలో తన ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని ,400 మీటర్ల పరుగు పందెంలో వెండి పథకాన్ని సాధించాడు .అండర్ 18 విభాగంలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న డి అభిలాష్ జావెలిన్ త్రోలోవెండి పథకాలను సాధించి ఈనెల ఏడవ తేదీన హనుమకొండ జిల్లా కేంద్రంలో ని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు .తమ పాఠశాల ,కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల ప్రిన్సిపల్ కుమారస్వామి విద్యార్థులను అభినందించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి కుమార్ స్వామి తో పాటు ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ సుమన్ ,పి ఈ టి ఎస్ రాజేందర్ ,కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు .

# కెజిబివి ఉపాధ్యాయులకు టైం స్కేల్ వర్తింపజేయాలి

### పిఆర్టీయు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు



జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్ 1 (మనం న్యూస్): కస్తూర్బా బాలికల విద్యాలయాల బోధన సిబ్బందికి కనీస వేతనం వర్తింపజేయాలని పిఆర్టీయు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యూనియన్ సభ్యత్వ నమోదులో భాగంగా గొల్లపల్లి మండలం కేజీబీవీ మోడల్ స్కూల్ వెలుగుమట్ల, గొల్లపల్లి, చిలువకోడూర్, రాఘవపట్నం, ఇబ్రహీం నగర్, చందోలి, రంగధాముని పల్లె పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగానే కేజీబీవీ ఉపాధ్యాయులకు సెలవులు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజు, మండల అధ్యక్షులు మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఉమేష్, జిల్లా బాధ్యులు వసంతరావు, సుదర్శన్, మండల బాధ్యులు దేవేందర్, గంగాధర్, శ్రీనివాస్, ప్రశాంతి, ప్రశాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### హిమాన్షి పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో..

# ఘనంగా తల్లిపాల వారోత్సావాలు

## ప్రభుత్వ నర్సింగ్ విద్యార్థినిలు, స్టాఫ్ నర్సులకు క్విజ్ పోటీలు



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 1 (మనం న్యూస్): స్థానిక హిమాన్షి పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల, వేములవాడలోని ప్రైవేట్ , ప్రభుత్వ హాస్పిటల్స్ లో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ లు, కాంపౌండర్స్, నర్సింగ్ విద్యార్థినిలకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అమృత హాస్పిటల్ ప్రముఖ పిల్లల వైద్యులు జి.సురేంద్రబాబు, హిమాన్షి హాస్పిటల్ వైద్యులు లక్ష్మణ్ దీపు, నీలిమ, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లియో మేరీలు పాల్గొని తల్లిపాల గొప్పతనం, ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆరోగ్య సమాజంపై బెంగుళూర్ నుండి వచ్చిన పేరెంటింగ్ కోచ్ విజయలక్ష్మి వివిధ ప్రశ్నలు అడిగి, గెలుపొందినవారికి బహుమతులు ప్రకటించారు. అనంతర టీం సభ్యులకు డాక్టర్ వాణి, మంజూష చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేశారు.

# అంగన్ వాడీ టీచర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## ఎమ్మెల్యేకు వినతి



వేములవాడ, ఆగస్ట్ 1 (మనం న్యూస్): అంగన్ వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న టీచర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే రమేష్ బాబుకు అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో మంగళవారం వినతిప త్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలలో ఆన్లైన్ పని భారం తగ్గించాలని కోరారు. 26 వేల రూపాయల కనీస వేతనం అందించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పింఛను కల్పించాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు హైకోర్టు, సుప్రీంకోర్టు స్టే ఇచ్చినప్పటికీ అంగన్వాడీ టీచర్ల విషయంలో న్యాయబద్ధమైన ఆలోచన చేయడం లేదన్నారు. చనిపోయిన వారికి ఐదు లక్షలు ఇవ్వాలని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం పది లక్షలు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. వితంతు పెన్షన్ ఇవ్వడం వర్తించేలా చట్టం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల మమత, అంగన్వాడి అధ్యక్షురాలు కల్లూరి చందన, వేములవాడ ప్రాజెక్టు అధ్యక్షురాలు సుపరి అంజలి, ప్రాజెక్టు కార్యదర్శి సామనపల్లి జ్యోతి, ట్రెజరీ తుంగతుర్తి పద్మ, స్వరూప, అన్నపూర్ణ, మంజుల, జ్యోతి, వాణి, మోక్ష, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు పాల్గొన్నారు.



# వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన కౌషిక్ రెడ్డి

ఇల్లందకుంట, ఆగస్టు 1 (మనం న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన పాతర్లపల్లి గ్రామానికి వెళ్లే రహదారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆ ప్రాంతంలో కొనసాగుతోన్న తాత్కాలిక మరమత్తు పనులను పరిశీలించిన ఆయన త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీకి ప్రధానోపాధ్యాయులు పడిపోయిన ప్రహరీ గోడ, వర్షపు నీటితో తడిచిన పుస్తకాలు, బియ్యం, ఇతర వంట సామాగ్రి గురించి వివరించారు. అనంతరం గ్రామంలో పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయనకు గ్రామ సర్పంచ్ రామ్ మల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు ఎక్కేటి సంజీవరెడ్డి వరద నీటితో దెబ్బతిన్న ఇండ్లను చూపించారు. వరద వల్ల ప్రతి సంవత్సరం రోడ్డు కొట్టుకపోవడాన్ని ప్రజా ప్రతినిధులు కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతర్లపల్లి గ్రామానికి రెండు వైపులా గల రహదారి తెగిపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. రహదారి శాశ్వత పరిష్కారానికి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి వంట సామాగ్రి గురించి మంత్రి గంగుల కమలాకర్ తో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో పాక్షికంగా దెబ్బతిన్న రహదారుల మరమ్మతుకు అధికారులతో మాట్లాడి మంత్రి దృష్టికి తీసుకెళ్తామని, త్వరితగతిన పనులు పూర్తయ్యే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, జడ్పిటిసి శ్రీరామ్ శ్యాం, సర్పంచులు రామ్ మల్లయ్య, కలల రాజిరెడ్డి, దిలీప్ రెడ్డి, రాజు సదానందం ఎంపీటీసీ దంసాని విజయకుమార్ మాజీ ఎంపీటీసీ రామ్ స్వరన్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు మైపాల్ రెడ్డి, చంద్రమోహన్, తిరుపతి, రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



జమ్మికుంట, ఆగస్టు 1 (మనం న్యూస్): అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందిన జమ్మికుంట పట్టణానికి చెందిన పలువురికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంలో పర్యటించిన ఆయన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, పిఎసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్, నాయకులు గాజుల భాస్కర్, దిడ్డి రామ్మోహన్, జుగురు సదానందం, పాతకాల రమేష్, దయ్యాల శ్రీనివాస్, భోగం వెంకటేష్, మైస మహేందర్‌తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించి..

# రోడ్డు ప్రమాదాలు నివారించాలి

### ఎస్పీ భాస్కర్

జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్ 1( మనం న్యూస్): ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాన్ని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్య మవుతుందని జిల్లా ఎస్పీ భాస్కర్ తెలిపారు. మంగళవారం స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో పోలీస్, సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, ట్రాఫిక్ నియమాలు పాటించే వారికి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకున్నప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించగలుగుతామన్నారు. దురదృష్టవశాత్తు ఎక్కువ మంది యువతే రోడ్డు ప్రమాదాల భారిన పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని ముఖ్యంగా సాయంత్రం 6 నుండి 9 గంటల మధ్యలో ఎక్కువ ప్రమాదంలో జరుగుతున్నాయని తెలిపారు. కావున యువత వాహన వేగాన్ని నియంత్రణతో నడపాలని అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని సూచించారు.ట్రాఫిక్ నియమాలు పాటించనప్పుడు ఏ విధంగా అయితే చలనాలు ,జైలు శిక్షలు విధించడం జరుగుతుందో అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు పాటించి సరైన పద్ధతిలో వెళ్లే వారికి బహుమతులు ప్రదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతో ఇతరులు మోటివేట్ అయి ట్రాఫిక్ నియమాలు పాటిస్తారనే ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యపరిచే విధంగా



కృషి చేస్తున్న ఎన్జీవో నిర్వాహకులు ఓజాను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు పాటించి, వాహనాలు నడుపునప్పుడు హెల్మెట్ ధరించిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి , ఎన్జీవో నిర్వాహకులు ఓజా, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ఇన్స్పెక్టర్ రఫీ ఖాన్, ట్రాఫిక్ ఎస్. ఐ రామచంద్రం, ఆర్ఎస్సై కృష్ణ, సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ బృందం, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు




మంచిర్యాల, ఆగస్టు 1 (మనం న్యూస్): అధిక శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని మంచిర్యాల వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక గోదావరి తీరంలోని గౌతమేశ్వరాలయం శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి సన్నిధిలో మంగళవారం 11 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చిలువేరు అరుణ రమేష్ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ కొంకుముట్టి వెంకటేశ్వర్లు, జోన్ చైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, గౌరిశెట్టి ధనలక్ష్మి, వాసవి క్లబ్ అధ్యక్షుడు నలుమాస్ ప్రవీణ్, కార్యదర్శి ఎర్రం వెంకటేష్, కోశాధికారి చిలువేరు మహేష్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు తాటిపల్లి సాయి వర్ధన్, ప్రోగ్రాం చైర్మన్ పడకంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు



జమ్మికుంట, ఆగస్టు 1 (మనం న్యూస్)ః ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి.సలీం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెగ్గని శ్రీనివాస్, ఎబివిపి నాయకులు అమ్మ వెంకటేష్, ఆటో యూనియన్ సభ్యులు రమేష్, శ్రీను, అభి, నాగరాజు, కిష్టయ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక బీమాలో పాత విధానాన్ని అమలు చేయాలి

### భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిషన్



కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్)ః భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందించే గుర్తింపు కార్డుతో పాటు ఇన్సూరెన్స్ వర్తింపు విషయంలో పాత విధానాన్ని అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిషన్ డిమాండ్ చేశారు. మంగళవారం కార్మిక శిక్షణ అధికారి రవి నేతత్వంలో జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘ భవనంలో కార్మికులకు కార్మిక చట్టాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలకిషన్ మాట్లాడుతూ జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు పొందాలన్నారు. ఇందులో వేలిముద్ర పేరిట కొత్త విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దీనివల్ల కార్మికులు ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాత విధానాన్ని అమలు చేయాలని కార్మికుల కష్టాలను గుర్తించాలన్నారు. శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని కార్మికులు చట్టాలపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారికి ప్రభుత్వం నుండి ప్రత్యేక సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కొఠారి కమలాకర్, జిల్లా కోశాధికారి కవాల్కర్ ఆనందరావు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని టిడిపి ధర్నా

### అదుపులోకి తీసుకున్న పోలీసులు



కొత్తపల్లి, ఆగస్టు 1 (మనం న్యూస్): అర్హులైన నిరుపేదలకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గంగాధర కనకయ్య ఆధ్వర్యంలో చింతకుంట గ్రామంలో మంగళవారం ధర్నా తలపెట్టారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొనేందుకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి గంగాధర కనకయ్య , రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొలుమల్ల సదానందం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రవెల్లి రవీందర్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎర్రవెల్లి వీనిత్ , కొత్తపల్లి మండల అధ్యక్షులు ఆకుల కాంతయ్య, ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి తుంగ బాబు , ఎస్సీ సెల్ కార్యదర్శి పోతుల రాజేష్ , ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడు మెరుగు శ్రీనివాస్, మండల కార్యదర్శి ఎం.డి. అంకుస్ తదితరులను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## ఆర్టీసీ కార్మికుల సంబరాలు

### కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



హుజురాబాద్ రూరల్, జులై 1 (మనం న్యూస్)ః ఆర్టీసీ సంస్థ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని హర్షిస్తూ మంగళవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఆర్టిసి కార్మికులు కలిసి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఆర్టిసి డిపో మేనేజర్ పి.అర్పిత, కౌన్సిలర్లు ముత్యం రాజు, శ్రీనివాస్ గౌడ్, కుమార్, తిరుమల, సురేందర్ రెడ్డి, రమేష్, పావని, డిష్ రమేష్, ఆర్టీసీ కార్మికులు కుడికాల అశోక్ బాబు, దేవేందర్ రెడ్డి, శివ, రతన్ సింగ్, సాధుల కిషోర్, రాజమౌళి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవం




చిగురుమామిడి, ఆగస్టు 1 (మనం న్యూస్)ః మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామంలో మంగళవారం ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు పతాకాన్ని ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షులు చిరంజీవి వెంకన్న, ఉపాధ్యక్షులు వంగపల్లి రమేష్, కోశాధికారి కన్నోజి బ్రహ్మాచారి, గౌరవాధ్యక్షులు వంగపల్లి రవి, నాయకులు కయ్యం వెంకటేష్, మేడి అంబాదాస్, లెంకల ప్రకాష్, కయ్యం అజయ్, మిట్టపల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఉమ్మడి జిల్లా ఒలంపిక్, క్రీడా సంఘాల బాధ్యులు



కరీంనగర్, ఆగస్టు 1 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గోపిని మంగళవారం ఉమ్మడి జిల్లా ఒలంపిక్, ఉమ్మడి క్రీడా సంఘాల భాద్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్కు పుష్ప గుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు. అనంతరం వారు జిల్లాలోని క్రీడారంగ పరిస్థితులను కలెక్టర్ కు వివరించారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రాంతీయ క్రీడా పాఠశాలలు మూడు ఉండగా కరీంనగర్ లో ఒకటి ఉందని, పాఠశాలలో సుమారు నాలుగేళ్లుగా కోచ్‌ల సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. కరీంనగర్ క్రీడా పోటీల నిర్వహణలో క్రీడాహబ్‌గా మారిందని తెలిపారు. అనంతరం కలెక్టర్ జిల్లాను క్రీడారంగంలో ముందు నిలిపేందురు తన వంతుగా సహాయ సహాకారాలు అందిస్తానని తెలిపినట్లు ఒలంపిక్, క్రీడా సంఘాల బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ప్యాట్రన్, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్దారెడ్డి, జిల్లా జిమ్నాస్టిక్స్ సంఘం అధ్యక్షులు నిరంజనాచారిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నవాబుపేట ఆలయాల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు

## అర్చకులు వెంకటరామకృష్ణశర్మ



చిగురుమామిడి, ఆగస్టు 1 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ కోదండ రామచంద్రస్వామి, శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయాల్లో అధిక శ్రావణమాసం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు పరంకుశ వెంకట రామకృష్ణ శర్మ తెలిపారు. మంగళవారం పౌర్ణమి సందర్భంగా చండీ సహిత రాజశ్యామల హోమం, రుద్రాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం భోగ శ్రీనివాసమూర్తికి అభిషేకంతో పాటు సుదర్శన యాగం కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శ్రావణమాసంలో ఆలయాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తే ఎంతో పుణ్యం వస్తుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై, తీర్థప్రసాదాల స్వీకరించాలని ఆయన కోరారు.

# కెసిఆర్ నేతృత్వంలో అన్ని విధాలా అభివృద్ధి

## ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



తిమ్మాపూర్, ఆగస్టు1 (మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాల్లో అన్ని విధాలా అభివృద్ధి జరుగుతోందని మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలంలోని మొగిలిపాలెం, నేదునూరు గ్రామాలలో పలు అభివృ ద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. నేదునూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన పలువురికి నివేషణా స్థలాల పట్టాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తాను మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. నేదునూరులో పేదలు గుడిసెల్లో ఉంటే వారికి ఇండ్లు ఎందుకు ఇవ్వలేదని గత ప్రభుత్వాలను ఆయన ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే అయ్యాక వారి బాధలు చూసి అధికారులతో మాట్లాడి ఇళ్లస్థలాలు ఇప్పిస్తున్నట్లు



చెప్పారు. సొంత భూమి ఉన్నవారికి ఇల్లు కట్టుకుంటే మూడు లక్షలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు భీమా ఇస్తుందని, గత ప్రభుత్వాలు ఏనాడైనా ఇలాంటి పథకాల గురించి ఆలోచించాయా అని ఆయన ప్రశ్నించారు. నేదునూరు పవర్ ప్లాంట్ కోసం స్థలాలు సేకరించిన కాంగ్రెస్ వారిని ప్రశ్నించాలని సూచించారు. అభివృద్ధి చేసేవారికే ప్రజలు ఆశీర్వాదాలు అందించాలని ఆయన కోరారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసిస్తూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్లూరి శంకర్, ఎంపిటిసి సభ్యులు కనకం కొమురయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఇనుకొండ జితేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి ల్యాగల వీరారెడ్డి, సర్పం చులు బోయిని కొమురయ్య, మేడి అంజయ్య, వెంకటేశ్వర రావు, అంజయ్య, ఉమ, తహసిల్దార్ కనకయ్య, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, పార్టీ శ్రేణులు, అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ వేడుకలు




కరీంనగర్, ఆగస్టు 1 (మనం న్యూస్)ః స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో మంగళవారం ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు రాబర్ట్ బాడెన్ పావెల్ చిత్రపటానికి పూలమాలను వేసి, స్కౌట్స్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద విద్యా ఉద్యమన్నారు. ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని నాలుగు సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ , రాష్ట్రపతి ఆవార్డులు పొంది క్రమశిక్షణ, విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనుకర్ రావు, ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, హరిప్రియ , సరిత, స్కౌట్ మాస్టర్ గంగారపు మల్లేశం, పి.ఇ.టి. లు గోలి సుధాకర్, రాజు, రాజబాపు, మల్లేశం, శైలజ పాల్గొన్నారు.

# చెల్పూర్ చెరువును పరిశీలించిన కౌశిక్ రెడ్డి



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 1 (మనం న్యూస్)ః ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చెల్పూర్ గ్రామ చెరువు మత్తడి తెగిపోడంతో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మంగళవారం చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తడి తెగి పోయి నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. తెగిపోయిన మత్తడికి మరమ్మతులు చేసి సరిచేస్తామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని రైతులు ఎలాంటి ఆందోళన కు గురికావద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# 27వ రోజుకు చేరిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె



ఇల్లంతకుంట, ఆగస్టు 1 (మనం న్యూస్)ః సమస్యల పరిష్కారాన్ని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో 27 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రైవేటు వ్యక్తులతో పనులు చేయించవద్దని పేర్కొంటూ స్థానిక ఎంపిడివోకు గ్రామ పంచాయితీ కార్మికులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు వర్కోలు మల్లయ్య, కోశాధికారి నల్ల చందన, నాయకులు రూప, బాబు, కిరణ్, మహేందర్, రవి, గట్టయ్య, కవిత, కిరణ్, రుక్కమ్మ, స్వప్న, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహణ

**- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్**

**- 336 బృందాలతో ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహణ**

**- కళ్ళ కలక వ్యాధి నివారణకు యాంటి బయాటిక్స్,ఐ డ్రాప్స్ పంపిణీ**

**- రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులందరికి హెల్త్ చెకప్ నిర్వహణ**

పెద్దపల్లి,ఆగస్టు 01 (మనం ప్రతినిధి) : పెద్దపల్లి జిల్లాలో ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు జిల్లాలో 336 బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఇంటింటి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించడం జరుగుతున్నదని,జిల్లాలో ఇప్పటివరకు 64 వేల 743 మందికి ఫీవర్ సర్వే నిర్వహించామని,మరింత విస్తృతంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫీవర్ సర్వే నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు.జిల్లాలో కళ్ళ కలక వ్యాధి వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఇంటింటా ఫీవర్ సర్వేలో కళ్ళ కలక వ్యాధి ఉన్న వారిని గుర్తించి అవసరమైన యాంటీ బయాటిక్స్ మందులు,ఐ డ్రాప్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రెసిడెన్షియల్,మోడల్ పాఠశాలలు,కే జీబీవీలు,సంక్షేమ హాస్టల్ విద్యార్థులందరకి హెల్త్ చెకప్ నిర్వహించి అవసరమైన వారికి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు వైద్యారోగ్యశాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.



## టెట్‌తో సంబంధంలేకుండా డిఎస్సీ నిర్వహించాలి

**కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు సాహెబ్‌హుస్సేన్**



వీణవంక-ఆగష్టు 01 (మనం న్యూస్): టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష )తో సంబంధంలేకుండా డిఎస్సీ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండి. సాహెబ్‌హుస్సేన్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రేపటి నుండి ఈ నెల 16 వరకు టెట్ నోటీఫికేషన్ విడుదల చేసిన రాష్ట్రప్రభుత్వం టెట్ అర్హత ఆధారంగా కాకుండా బీఈడి చేసిన వారికి కూడా అవకాశం కల్పించాలని అన్నారు. తెరాస ప్రభుత్వం ఏర్పాటు అయి 9 సంవత్సరాలు గడిచినా కూడా టెట్ పేరుతో కాలయాపన చేస్తుందని దీని వల్ల బీఈడి చేసిన చాలా మంది విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని కూడా రాష్ట్రప్రభుత్వం పరిగణలోకి తీసుకొని బీఈడి చేసిన వారికి డిఎస్సీలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ఇంటి ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

### గ్రూప్-3 ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి రాజేశ్వరి**

మంచిర్యాల, ఆగస్టు 1 (మనం న్యూస్): రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనార్టీ సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఉద్యోగ భర్తీల నోటిఫికేషన్ దృష్ట్యా గ్రూప్-3 ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షల కొరకు హాజరయ్యే మైనార్టీ వర్గాల అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా తరగతులను 60 రోజుల పాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ కార్యాలయం, హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ ఈ-మెయిల్ ద్వారా ఈ నెల 13వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 08736 259911లో సంప్రదించాలని, తొలుత దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజేశ్వరి సూచించారు.

### ఓబిసి జాతీయ మహాసభను విజయవంతం చేయాలి

**బిసి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రమేష్**

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్): అఖిలభారత జాతీయ ఓబిసి ఎనిమిదవ మహాసభను విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూపనార్ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో మహాసభ వాల్ పోస్టర్‌ను బిసి సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన తిరుపతి లోని ఎస్‌వి యూనివర్సిటీ స్టేడియంలో ఉదయం 9 గంటల నుండి సభ జరుగనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్న ఈ సభకు బిసిలంతా పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు గాజుల జక్కయ్య, వైరాగడి మారుతి పటేల్, గడ్డల శంకర్, అనుముల శంకర్, సిరికొండ సాయికృష్ణ, ఆవిడపు ప్రణయ్, బొట్టుపల్లి ప్రశాంత్, సైదం నాగరాజు, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.


మనం కావలెను
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

మంచిర్యాల జిల్లా: మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, నస్పూర్, హాజీపూర్, లక్షెట్టిపేట్, దండెపల్లి, జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్, భీమారం, కన్నెపల్లి, నెన్నెల్, భీమిని, తాండూర్, కాసిపేట,

ఆసిఫాబాద్ జిల్లా: కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాలా, చింతలమానెపెల్లి, పెంచికలపేట్, బెజ్జూరు, దహేగాం, రెబ్బెన, వాంకిడి, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), తిర్యాని.

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

నిర్మల్ జిల్లా: నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

ఆదిలాబాద్ జిల్లా: అదిలాబాద్, బోథ్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నం:
సెల్ : 96666 99086, 83339 98076

## నిజామాబాద్

# సీబీఆర్టీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు




### నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

### అదనపు కలెక్టర్ యాదిరెడ్డి

నిజామాబాద్, ఆగస్టు 1 (మనం న్యూస్): ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో బోధన, బోధనేతర ఖాళీల భర్తీ కోసం నియామక మండలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్మెంట్ టెస్ట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి సూచించారు. సీబీఆర్టీ పరీక్షల ను పురస్కరించుకుని మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలోని కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. పరీక్ష ఏర్పాట్ల గురించి, అభ్యర్థులు పాటిం చాల్సిన నిబంధనల గురించి అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లాలో ఈ నెల 05 నుండి 17 వ తేదీ వరకు పరీక్షలు కొనసాగనున్నాయని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా కేంద్రంలోని అర్సపల్లి వద్ద గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్, ఆర్మూర్ మండలం చేపూర్ వద్ద గల క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజీలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మూడు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయని, మొదటి షిఫ్ట ఉదయం 8 .30 గంటల నుండి 10 .30 వరకు, రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 12 . 30 నుండి 02:30 గంటల వరకు, మూడవ షిఫ్ట్ సాయంత్రం 04 .30 నుండి 06 .30 గంటల వరకు ఉంటుందని వివరించారు. నిర్ణీత సమయానికి గంటన్నర ముందుగానే అభ్యర్థులను లోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్ష ప్రారంభం కావడానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాల మెయిన్ గేట్లు మూసివేస్తారని, ఆ తరువాత వచ్చిన అభ్యర్థులు లోనికి అనుమతించబడరని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులు నిర్ణీత సమయానికి కనీసం గంటన్నర ముందే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు తమవెంట తప్పనిసరిగా ఆధార్, పాన్ కార్డు, ఓటర్ ఐ.డీ, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఫోటో ఆధారిత గుర్తింపు కార్డులో ఏదైనా ఒక గుర్తింపు కార్డును తేవాలని, సెల్ ఫోన్, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తేకూడదని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో తగినంత వెలుతురు, సరిపడా లైటింగ్, తాగునీరు, టాయిలెట్ ఇత్యాది వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో ఏఎన్ఎం ను నియమించాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తుతో పాటు మహిళా పోలీసు సిబ్బంది ఉండేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహిస్తున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్ ను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, నిబంధనలను తుచ తప్పకుండా అమలయ్యేలా చూడాలని యాదిరెడ్డి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### బాధితురాలికి ఎల్ వోసి అందించిన మంత్రి



భీంగల్, ఆగస్ట్ 1 (మనం న్యూస్): వెన్నెముక సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న కమ్మర్‌పల్లి మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన కె.అనసూయకు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో మెరుగైన వైద్య చికిత్సను అందించేందుకు మంత్రి ప్రశాంత్‌రెడ్డి రెండున్నర లక్షల రూపాయల ఎల్‌ఓసిని మంగళవారం అందించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులు మంత్రిని కలవగా, ఎల్‌ఓసి పత్రాలను అందించారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ



ఆర్మూర్, ఆగస్టు 1 (మనం న్యూస్): ఆర్మూర్ మండలంలోని కోమన్‌పల్లి ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు ఆర్మూర్ కు చెందిన ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ అనిల్ పడాల్ 86 పరీక్ష అట్టలు, పెన్నులు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి చదవకుండా ఇష్టంతో చదువాలని అలాగే దంత పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం డాక్టర్ అనిల్ పడాల్‌ను గ్రామ సర్పంచ్ నీరడి రాజేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలూరి నర్సయ్య ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యా యులు దూలూరి నర్సయ్య, సర్పంచ్ నీరడి రాజేశ్వర్, గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ రోహణ్ గౌడ్, ఉపాధ్యాయులు ఆనంద్, శ్రీనివాస్, గడ్డి చిన్నయ్య,సాయన్న,రాజేందర్ గౌడ్, చిన్నయ్య,డాక్టర్ అనిల్ పడాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### బాధితులకు రాకేష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ



ఆర్మూర్, ఆగస్టు 1 (మనం న్యూస్)ః మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు రాకేష్ రెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో మంగళవారం టార్పాలిన్ కవర్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే వీధి వ్యాపారస్తులకు గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరీష్, మల్లయ్య, హరీష్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళ కలక నివారణ కోసం తెలంగాణ యూనివర్సిటీలో ఆరోగ్య శిబిరం

డిచ్‌పల్లి, ఆగస్టు 1 (మనం న్యూస్): తెలంగాణ విశ్వవిద్యాలయంలో అంటువ్యాధులను అరికట్టడంలో భాగంగా రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయ హెల్త్ సెంటర్‌లో మంగళవారం మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ మెగా క్యాంపు ప్రారంభం సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా విద్యార్థినీ, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ అనారోగ్యానికి గురికాకుండాతగు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం అందించే ఈ సేవలను విద్యార్థినీ విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత మాట్లాడుతూ కళ్ళకలక జ్వరము, తలనొప్పితో పాటు తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందని పేర్కొన్నారు. దీనివలన కళ్ల వెంట నీరు కారడం, కళ్ల మంటలు తీవ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ వ్యాధి సోకిన వారు మాస్కులు, కళ్లద్దాలు విధిగా ధరించాలని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ఏడు రోజుల వరకు ఐ సొల్యూషన్ లో ఉండాలని సూచించారు. అనంతరం సుమారు 100 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి చుక్కల మందులు, టాబ్లెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య సిహెచ్.ఆరతి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ కె.సంపత్ కుమార్, డాక్టర్ రాజేశ్వర్, ఎఎన్ఎం సుజాత, ఎస్టేట్ ఆఫీసర్లు అశోకవర్ధన్ రెడ్డి, యాదగిరి తదితర బోధన



బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని చీఫ్ వార్డెన్ డాక్టర్ మహేందర్ రెడ్డి సమన్వయం చేయగా హాస్టల్ వార్డెన్స్ డాక్టర్ గంగా కిషన్ డాక్టర్ కిరణ్ రాథోడ్ ఏర్పాట్లను పరిశీలించారు.